ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
గురువారం | 27 | జూన్ | 2024
పేజీలు: 11

## చిలుకూరులో
## గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం



11



11

ధరణి దరఖాస్తుల పరిష్కారంలో

## తప్పులు చేయకుండా జాగ్రత్తగా చేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



# రాత్రికి రాత్రే.. మట్టి మాయం

అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలకు మట్టి తరలింపు

## పట్టించుకోని అధికారులు

చౌటుప్పల్, జూన్ 26 (ప్రజాజ్యోతి): సారవంతమైన వ్యవసాయ భూమిలో మట్టిని రాత్రికి రాత్రే అక్రమార్కులు మాయం చేస్తున్నారు. మట్టిని అక్రమంగా తరలించొద్దని కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ, అక్రమార్కులు ఇష్టా రాజ్యాంగా ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్నారు. మట్టి మాఫియాను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ భూములలో మట్టిని అనుమతులు లేకుండానే అక్రమార్కులు తరలిస్తున్నారు. రాత్రి 11గంటల నుంచి తెల్లవారుజామున 4గంటల వరకు హద్దు అదుపు లేకుండా ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్నారు. జాతీయ రహదారి పైకి రాకుండా గ్రామం వెనుక భాగం నుంచి చౌటుప్పల్ రెవిన్యూ పరిధిలోని ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్నారు. వ్యవసాయ భూమిలో దాదాపు 8ఫీట్ల లోతు మేరకు తవ్వారు. గ్రామ శివారు ప్రాంతంలోని పొలాల మధ్య కావడంతో గ్రామస్తులు గమనించలేదు. జన సంచారం తక్కువగా ఉండడంతో, అదే అదునుగా

..మిగతా 2లో



2

4కోట్ల విలువ చేసే 15,75కేజీల

## గంజాయి స్వాధీనం

డ్రగ్స్,గంజాయి సరఫరా చేసే వారిపై ఉక్కు పాదం మోపుతాం
యువత తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేసు కోవద్దు
ఎలాంటి చెడు అలవాట్లకు లోను కావద్దు
నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి,
సికింద్రాబాద్ రైల్వే ఏసీపీ ఎస్ ఎన్, జావీద్ జావీద్

డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు

## యువత బానిస కావద్దు

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




2



# రాత్రికి రాత్రే.. మట్టి మాయం

మొదటి పేజీ తరువాయి...

భావించి రాత్రి సమయాల్లో మట్టిని తరలిస్తూ దబ్బులు దన్నుకుంటున్నారు.

**గ్రామ శివారు ప్రాంతాలే టార్గెట్..**

చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాలలో రాత్రి సమయాల్లో మట్టిని తరలిస్తున్నారు. ఆయా గ్రామ శివారులో గ్రామానికి దూరంగా ఉన్న భూములనే ఎంచుకుంటున్నారు. చీకటి పడిందంటే ఆ భూములలో మట్టిని గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఇటుక బట్టీల వ్యాపారం సాగుతుండడంతో, మట్టి మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

**పట్టించుకోని అధికారులు..**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా మట్టి వ్యాపారం జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా మాకు అడ్డు చెప్పేది ఎవరనే విధంగా మట్టిని మాయం చేస్తున్నారు. ఇంత తతంగం నడుస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం కళ్ళు మూసుకుని తమకేమీ పట్టనట్టుగా ఉంటున్నారంటే బలమైన కారణమే ఉంటుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# 4కోట్ల విలువ చేసే 15,75కేజీల గంజాయి స్వాధీనం

**డ్రగ్స్,గంజాయి సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతాం**
**యువత తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేసు కోవద్దు**
**ఎలాంటి చెడు అలవాట్లకు లోను కావద్దు**
**నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి, సికింద్రాబాద్ రైల్వే ఏసీపీ ఎస్ ఎన్, జావీద్ జావీద్**



భువనగిరి,జూన్ 26 (ప్రజాజ్యోతి): బుధవారం నాడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం – అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ లోని వివిధ జిల్లాలలో,సికింద్రాబాద్ రైల్వే స్టేషన్,ఖాజీ పేట్ నల్లగొండ రైల్వే స్టేషన్ లలో ఇతర చోట్ల,పట్టుకున్న 4కోట్లు విలువ చేసే 15,75కేజీ ల గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లోని తుక్కాపూర్ గ్రామం లో,నల్లగొండ ఎస్పీ హరిచందన దీప్తి,సికింద్రాబాద్ రైల్వే ఏసీపీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశం లో పాల్గొన్న,ఎస్పీ హరిచందన మాట్లాడుతూ యువత తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు లోను కాకుండా మాదక ద్రవ్యాలకు,దూరంగా ఉండాలని,ఆరోగ్యకర ఆలోచనలతో ముందుకు సాగాలని,మంచి దారిలో నడిచి జీవితంలో విజయం సాధించాలని అన్నారు. ఒకప్పుడు హైదరాబాదు సిటీకే పరిమితమైన డ్రగ్స్ ఈరోజు గ్రామాలలోకి పాకిందని, నాగరికత మితిమీరి పక్కదారి పడుతుందని ఇది చాలా బాధాకరమని,ఈ మహమ్మారికి బానిస కావద్దని అన్నారు. వ్యవస్థలో,ఇమడలేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వలన క్రైమ్ రేటు పెరుగుతున్నదని,డ్రగ్స్ వలన కుటుంబాలకే కాకుండా సమాజానికే నష్టమని తెలిపారు.యువతను చక్కదిద్దే బాధ్యత అందరిపైన ఉందని మన మిత్రుడు,మనతోపాటు చదివే వారు బాగుండాలని ప్రపంచంలో ఎక్కడా లేని యువ,శక్తి మన భారతదేశంలో ఉందని, యువశక్తి వల్లనే సగటు వృద్ధిలో దేశం ముందుకు పోతుందని అన్నారు. అలాంటి యువత భవిష్యత్ బాగుండాలని అన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,వారిని గమని స్తుండాలని సూచించారు. ముఖ్యమంత్రి డ్రగ్స్ పట్ల ఉక్కుపాదం మోపారని, ఎంత పెద్ద,వారైనా కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. అందరం కలిసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిద్దామని,ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు.





అలాగే సికింద్రాబాద్ రైల్వే ఏసీపీ ఎస్, ఎన్ జావీద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు శరీర వ్యవస్థను నాశనం చేస్తాయని, మన మంచి కోరే అమ్మా నాన్నల మాట వినాలని, మంచి స్నేహితులతో ఉండాలని, నెగటివ్ విషయాలకు పోవద్దని, స్వయం కట్టడి ఉండాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా యంత్రాం గానికి తోడ్పడాలని,డ్రగ్స్ పై ఎవ్వరైనా సరే టోల్ ఫ్రీనెంబరు 14416 సమాచారం ఇవ్వాలని,ప్రారంభ దశలోనే నిర్మూలిస్తామని,డ్రగ్స్ వలన ఆరోగ్యపరంగా,ఆర్థిక సామాజిక పరంగా దుష్ప రిణామాలు ఉంటాయని, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని,గ్రామ స్థాయిలో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని,డ్రగ్స్ వినియోగం పట్ల ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ అమలులో ఉందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరం కలిసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పనిచేద్దామని, లీగల్,మెడికల్,పోలీసు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా కల్చరల్ యాక్టివిటీస్ పై దృష్టి పెట్టాలని,స్వతహాగా నైపుణ్యం పెంచుకోవాలని,ఆర్ట్ ఫామ్స్ పై సమయం వెచ్చించాలని, పాజిటివ్ ఆలోచనలతో చదువుపై శ్రద్ధ పెట్టాలని, అమ్మానాన్నల ఆశల సాధనకు కృషి చేయాలని అన్నారు.డ్రగ్స్ ఫ్రీ ఇండియా అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబోతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ జిల్లా ల ఇన్స్పెక్టర్ లు,సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 26 (ప్రజాజ్యోతి): యువత తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దని, ఎలాంటి చెడు అలవాట్లకు లోను కావద్దని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉద్బోధించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం –అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ,మెడికల్ పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూయువత తమ స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దని,చెడు అలవాట్లకు లోను కాకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,ఆరోగ్యకర ఆలోచనలతో ముందుకు సాగాలని, మంచి దారిలో నడిచి జీవితంలో విజయం సాధించాలని అన్నారు. ఒకప్పుడు హైదరాబాదు సిటీకే పరిమితమైన డ్రగ్స్ ఈరోజు గ్రామాలలోకి పాకిందని,నాగరికత మితిమీరి పక్కదారి పడుతున్నదని,ఇది చాలా బాధాకరమని,ఈ మహ మ్మారికి బానిస కావద్దని అన్నారు.వ్యవస్థలో ఇమడలేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వలన క్రైమ్ రేటు పెరుగుతున్నదని,డ్రగ్స్ వలన కుటుంబాలకే కాకుండా సమాజానికే నష్టమని తెలిపారు. యువతను చక్కదిద్దే బాధ్యత అందరిపైన ఉందని,మన మిత్రుడు మనతోపాటు చదివే వారు బాగుండాలని,ప్రపంచంలో ఎక్కడా లేని యువ శక్తి మన భారతదేశంలో ఉందని, యువశక్తి వల్లనే సగటు వృద్ధిలో దేశం ముందుకు పోతున్నదని,అలాంటి యువత భవిష్యత్ బాగుండాలని అన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,వారిని గమనిస్తుండాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి డ్రగ్స్ పట్ల ఉక్కుపాదం మోపారని, ఎంత పెద్ద వారైనా కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా



తెలిపారు. అందరం కలిసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహిద్దామని,అలాగే భువనగిరి అభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ. మాదకద్రవ్యాలు శరీర వ్యవస్థను నాశనం చేస్తాయని, మన మంచి కోరే అమ్మా నాన్నల మాట వినాలని, మంచి స్నేహితులతో ఉండాలని నెగటివ్ విషయాలకు పోవద్దని, స్వయం కట్టడి ఉండాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా యంత్రాంగానికి తోడ్పడాలని, డ్రగ్స్ పై ఎవ్వరైనా సరే టోల్ ఫ్రీనెంబరు,14416 సమాచారం ఇవ్వాలని,ప్రారంభ దశలోనే నిర్మూలిస్తామని,డ్రగ్స్ వలన ఆరోగ్యపరంగా,ఆర్థిక సామాజిక పరంగా దుష్పరి ణామాలు ఉంటాయని, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని,గ్రామ స్థాయిలో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని, డ్రగ్స్ వినియోగం పట్ల ఎన్.డి.పి.ఎస్.యాక్ట్ అమలులో ఉందని,కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందరం కలిసి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పనిచేద్దామని, లీగల్, మెడికల్, పోలీసు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందేలా కల్చరల్ యాక్టివిటీస్ పై దృష్టి పెట్టాలని, స్వతహాగా నైపుణ్యం పెంచుకోవాలని, ఆర్ట్ ఫామ్స్ పై సమయం వెచ్చించాలని, పాజిటివ్ ఆలోచనలతో చదువుపై శ్రద్ధ పెట్టాలని, అమ్మానాన్నల ఆశల సాధనకు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియా అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబోతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఎంపిపి నరాల నిర్మల,జడ్పిటిసి లు బీరు మల్లయ్య,అనూరాధ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జయశ్రీ ,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి,జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి,రమణి,జిల్లా డిప్యూటీ వైద్య అధికారి డాక్టర్ శిల్పి, సైకియాటిస్ట్ డాక్టర్ ప్రీతి స్వరూప్,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ జయపాల్ కళాశాల ప్రిన్సిపల్ పాపిరెడ్డి సఖి ఎన్.జీ.ఓ.డాక్టర్ ప్రమీల ఎన్.జీ.ఓ కరణ్,తదితరులు మాదకద్రవ్యాల దుష్ప రిణామాలు,వాటి నిర్మూలన, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,కౌన్సిలింగ్ చట్టపరమైన చర్యలు,శిక్షలు వివరించారు.జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా పనిచేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల హానికర ప్రభావాల పట్ల జాగ్రత్తలు, అవగాహన కలిగించే పోస్టర్లను ఆవిష్కరించారు.తొలుత మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# మాదకద్రవ్యాలు,మద్యంపై విద్యార్థులతో ర్యాలీ

**ఎస్సై చందా వెంకటేశ్వర్లు**

మునుగోడు జూన్ 26(ప్రజా జ్యోతి): మాద కద్రవ్యాలు మద్యం పై విద్యార్థులతో ర్యాలీ. మునుగోడు మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మద్యం,మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, గుట్కా,పాన్ మసాలా,సిగరెట్లు వంటి మత్తు పానీయాలకు బానిసై యువకులు,మైనర్లు చిన్నతనంలోనే ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు,ఇప్పటికైనా







మాదకద్రవ్యాలు అలవాటైన పిల్లల తల్లిదండ్రులకు, మాదకద్రవ్యాలు ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భీమనపల్లి సైదులు, ఎండి అన్వర్,జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి బాసరాజు అంజయ్య, సబీన,సుధకర్, కే.రత్నయ్య, అన్నపురెడ్డి, వెంకటేశ్వర్లు,స్వామి,చంద్రంఅధ్యాపక బృందం రాజకీయ ప్రముఖులు యువత,పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్తకు డాక్టరేట్ ప్రధానం

**గుర్తించిన ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్( ఐపీపీసీ సంస్థ)**

**సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా పట్టాను అందుకున్న ముప్పిడి రవి**

నార్కట్ పల్లి జూన్ 26( ప్రజా జ్యోతి) సామాజిక సేవ కార్యక్రమాలకి గాని ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్( ఐపీఎసి) సంస్థ డాక్టరేట్ ప్రధానం చేశారు. నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి రవి పుడమి నేషనల్ బ్లడ్ ఫౌండేషన్ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ కృష్ణంరాజు గారితో పని చేస్తూ మన తెలంగాణలో పలు జిల్లాల్లో రక్తదానం దాతలను పంపించి వారి అవసరం తీర్చి సోషల్ వర్కర్ గా గుర్తింపు పొంది అనేక రకాల సేవా కార్యక్రమాల్లో పాల్గొని ముందుండి నడిపిస్తూ సేవ చేస్తుండే వారు. వారు చేసే సేవలకు ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్( ఐపీఎసి) విడుదల చేసిన డాక్టర్ రేట్ డిగ్రీకి నామినేషన్ లో ఎంపికయ్యారు. ఈ అవార్డును ఐకానిక్ పీస్అవార్డ్ కౌన్సిల్ గారిచే సంస్థ ప్రతినిధుల మీరుగా ఢిల్లీలో డాక్టరేట్ పట్టానందుకున్నట్లు ముప్పిడి రవి పత్రిక ప్రకటనలలో తెలిపారు.








# ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తేవాలి

**క్రీడాకారులతో మాట్లాడుతున్న బోనగిరి గణేష్**

ఆలేరు, జూన్ 26,(ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని ఇండోర్ స్టేడియంను క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణంలో యువజన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణ కేంద్రంలో గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా ఆలేరు పట్టణంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా ఉంచడంతో క్రీడాకారులకు క్రీడలను శిక్షణ ఇవ్వడం జరగడం లేదన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణ కేంద్రానికి మారుమూల గ్రామాల నుండి యువతి యువకులు క్రీడలపై ఆసక్తితో ఇండోర్ స్టేడియం కి రావాలని ఉందని, మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో క్రీడల పై వారికి ఆసక్తి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక ఉపాధి లేక క్రీడలను నమ్ముకున్న క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రదర్శించకపోవడంతో వారు నిరాశ నిస్పృహలతో ఉన్నారని అన్నారు. తాము చేపట్టిన యువజన సర్వే ద్వారా యువత ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న కాలంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, భరత్, ప్రశాంత్, రాజు తదితరులు ఉన్నారు.

# ఉన్నత పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**మున్సిపల్ చైర్మన్ సన్మానిస్తున్న ఉపాధ్యాయులు.**



ఆలేరు, జూన్ 26(ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలను ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం వివరాలు, మౌలిక వసతుల గురించి ప్రధాన ఉపాధ్యాయులు దాసరి మంజులను అడిగి తెలుసుకున్నారు. నూతన అడ్మిషన్ల గురించి ఆరా తీశారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, నూతనంగా పాఠశాలలో విధులలో చేరిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటినుండి విద్యార్థులకు దశాదిశ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శంకరయ్యను పాఠశాల పక్షాన ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు యోగేశ్వరరావు, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, డాక్టర్ పోరెడ్డి రంగయ్య, రావుల సత్యనారాయణ రెడ్డి, పసుపులేటి నరేంద్ర స్వామి, సైదులు, సత్యనారాయణ, స్వర్ణలత, వేణు, మీరా, సిఆర్పి తిరుపతి తదితరులు ఉన్నారు.

# అభినవ్ పేరు శాశ్వతంగా నిలవాలి

కోదాడ టౌన్ జూన్ 26 ( ప్రజా జ్యోతి): ఆసియన్ చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ పేరు కోదాడ లోనే కాదు ఆసియా ఖండం లోనే చిర స్థాయి గా నిలిచి పోతుందని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణం లో చెస్ ఛాంపియన్ అభినవ్ పేరు తో నయా నగర్ లో నిర్మించిన ముఖద్వారాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే చందర్రావు , పిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి,డాక్టర్ సుబ్బారావు,ఎర్నేని వెంకటరత్నం బాబు, పాయల కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# సొంత ఖర్చులతో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ

మఠంపల్లి జూన్ 26 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు బుధవారం నాడు జిల్లా యువజన నాయకుడు పరాశారం అయ్యప్ప పాఠశాల విద్యార్థులకు రూ.10,000 విలువైన నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్ళు, కంపాస్ బాక్సులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం కూడా విద్యార్థిని విద్యార్థులక సహాయ సహకారాలు చేస్తూ పేద పిల్లలకు సేవ చేయడానికి తను ఎప్పుడు ముందుంటానని ఎల్లప్పుడు ప్రజాసేవలో ముందుంటానని తెలియజేశారు.విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి వర్కర్లు,ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడి హరికృష్ణ జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి జూన్ 26( ప్రజా జ్యోతి): ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ తన జన్మదిన వేడుకలను బుధవారం నార్కట్ పల్లి మండల కేంద్రంలోని అక్షర అనాథ ఆశ్రమంలోని చిన్నారులతో కలిసి కేకు కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అదేవిధంగా శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి చెర్వుగట్టులోని సుమారు 100 మంది యాచకులకు,పేదలకు, నిరాశ్రయులకు ఆయన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో ఉన్న నిరాశ్రయుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం నిజంగా నా అదృష్టం, ఏమి పెట్టి కొనుక్కున్న ఈ ఆనందం దొరకదని, చాలా సంతోషంగా ఉందని అన్నారు. పలువురు మాట్లాడుతూ హరికృష్ణ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని, జన్మదినం సందర్భంగా అన్నదానం చేయడం మంచి కార్యక్రమం అని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో బొబ్బని లవకుమార్,దైద నాగరాజు,రాచకొండ పాండు,మురళి,రమేష్,శ్రీకాంత్ రవి తదితరులు పాల్గొన్నారు.





## చిలుకూరులో మదర్ డైరీ సర్వసభ్య సమావేశం

చిలుకూరు జూన్ 26 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలంలో చిలుకూరు ఆనంద్ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి ఏదైనా సహాయ సహకారాలు కావాలంటే అందిస్తామని అన్నారు.



రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలు అయినా అందరికీ వర్తించేలా చేస్తామని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. సంఘం కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన సురగాని యాదగిరి, ఉపాధ్యక్షులు రోశయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శిరీష నాగేంద్రబాబు, ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, ఎంపీటీసీ రమణా నాగయ్య, మేనేజర్ అప్పారావు,జనార్ధన్, దొడ్డ నారాయణరావు, డాక్టర్ పెంటయ్య, డాక్టర్ వీరారెడ్డి, బాబు, నెల్లూరు నాగేశ్వరరావు, వెంకటయ్య, బండి కాశయ్య, సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సురభి పాల సంఘం అధ్యక్షునిగా మామిడాల సోమయ్య

ఆలేరు, జూన్,26(ప్రజాజ్యోతి): ఆలేరు మండలం రాఘవ పురం గ్రామంలోని సురభి పాల సంఘం అధ్యక్షుడిగా మామిడాల సోమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సంఘం నూతన డైరెక్టర్లుగా మామిడాల భాను, గంగరబోయిన నాగరాజు, మాల్గా యాదగిరి ఎన్నిక కాగా నూతన అధ్యక్షుడు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మాజీ అధ్యక్షుడు గడ్డం నాగరాజు, చుక్కల బాలయ్య, బొంకూరి సంతోష్, మామిడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నాంపల్లిలో మాదకద్రవ్యాల నిర్మూలనపై భారీ ర్యాలీ

**డ్రగ్స్‌తో స్నేహం చేయవద్దు..**
**జీవితాలను పాడు చేసుకోవద్దు**
**యువత డ్రగ్స్ మాయలో పడవద్దు**
**మత్తుకు బానిసైతే బ్రతుకు చిత్తే**
**డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యత ఎస్సై లచ్చిరెడ్డి**



నాంపల్లి,జూన్,26(ప్రజాజ్యోతి):సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో యువత మత్తుకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని, యువత డ్రగ్స్ మాయలో పడవద్దని నాంపల్లి ఎస్సై బి. లచ్చిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్, అంగడి బజార్ సెంటర్ లలో డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.డ్రగ్స్ తో స్నేహం చేయవద్దు.. జీవితాలను పాడు చేసుకోవద్దని విద్యార్థులు పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గంజాయి రవాణా ఎక్కువైనట్లుగా మీడియా ద్వారా తెలుస్తుందని దేశ ప్రజల భవిష్యత్తుకు అత్యంత ప్రమాదకరమని అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాలను దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు నిరోధానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు డ్రగ్స్ ను అస్త్రంగా ప్రయోగిస్తున్నారని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైతే బ్రతుకు చిత్తు అన్నారు.డ్రగ్స్ ను అరికట్టేందుకు ప్రజలు అన్ని గ్రామాల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, డ్రగ్స్ నిర్మూలన మనందరి బాధ్యతని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం





హుజూర్ నగర్, జూన్ 26 (ప్రజా జ్యోతి): పట్టణంలోని శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు బుధవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం, మూర్తి కుంభారాధన, నిత్య హెూమం, నిత్య పూర్ణాహుతి, బలి ప్రధానం, శ్రీ స్వామివారి గరుడ వాహన సేవ, హుజూర్ నగర్ తిరువీధులలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, గౌరవ అధ్యక్షులు దేవరం రవీందర్ రెడ్డి, ముసుకుల నర్సిరెడ్డి, చల్లంచర్ల ఆనంద్, ఆదినారాయణ, శంకర్ రెడ్డి, కుసుమ రామకృష్ణారెడ్డి, బూరుగు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి జయప్రద రెడ్డి, చిట్టిపోలు నాగేశ్వరరావు, నూకల మల్లికార్జున్, పోలిశెట్టి నరసింహారావు, శంకర్రావు, పట్టణ ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.



## అధికారులు ప్రభుత్వ పథకాలను చేరవేయాలి

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**

కోదాడ టౌన్ జూన్ 26 ( ప్రజా జ్యోతి): అధికారులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలి. 2014 సంవత్సరంలో ఎమ్మెల్యేగా గెలిచిన కానీ మా ప్రభుత్వం లేకపోవడంతో కోదాడ నియోజకవర్గం నిధులు వెచ్చించలేకపోయాను. ఈసారి అధిక మొత్తంలో నిధులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని ఆమె అన్నారు. కావున అధికారులు సమస్యను చూసి స్పందించి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఏ కండువా కప్పుకున్న సరే వారికి న్యాయం జరిగేలా చూస్తాన్ని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ అధికారులకు జీతాలు నెలలో మొదటి వారంలోనే పడుతున్నాయన్నారు.అందరూ సమన్వయంతో పనిచేస్తే కోదాడని ఒక లెవెల్లో తీసుకువెళ్తానని ఆమె అన్నారు. ఇప్పటివరకు కోదాడ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎంపీటీసీలకు, ఎంపీపీ, జెడ్పిటిసిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాప్రతినిధులకు చివరి సమావేశం కావడంతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.ముందుగా అధికారులు జరిగిన అభివృద్ధి జరుగుతున్న అభివృద్ధి గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ లిక్కి గురవమ్మ వెంకటయ్య, ఎంపీడీవో వివి రామచంద్రరావు, ఎమ్మార్వో సాయి గౌడ్ , ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుని ఏర్పాటు చేయండి

**నల్లగొండ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత**
**ఐ ఎన్ టి యు సి యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రజ్ఞానాయక్ వినతి**



సంస్థాన్ నారాయణపురం జూన్ 26, (ప్రజాజ్యోతి) : నల్లగొండ డిపో నుంచి చౌటుప్పల్ కి వెళ్లే ఆర్టీసీ బస్సును సంస్థాన్ నారాయణపురం మండలంలోని కంకణాలగూడెం, సేరిగూడెం, చిమిరియాల మీదుగా వెళ్లాలని నల్లగొండ డిపో సీఐ హుస్సేన్ ని ఐ ఎన్ టి సి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రజ్ఞానాయక్ కోరారు. బుధవారం ప్రజ్ఞ నాయక్ సేరిగూడెం మాజీ సర్పంచ్ సర్పల్లి సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ నేతలు ఈదా శంకరయ్య, కరెంటు పాండులతో కలిసి నల్లగొండ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ప్రతినిత్యము ఈ గ్రామాల నుంచి విద్యార్థులు హైదరాబాద్, చౌటుప్పల్ లోని పాఠశాలలు ,కళాశాలలకు చదువుల కోసం వెళ్తున్నారని తెలిపారు. అలాగే నిత్యం భవన నిర్మాణ కార్మికులు, వృద్ధులు, ఇతర వ్యాపారులు చౌటుప్పల్ కు వెళ్తున్నారని వారికి బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతినిత్యం ఉదయం ఎనిమిది గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు రెండుసార్లు ఈ బస్సులను ఈ గ్రామాల మీదుగా వెళ్లే విధంగా చూడాలని వారు కోరారు. గతంలో ఈ గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సులు నడిపే వారని, తిరిగి ఆ బస్సులను పునరుద్ధరించాలని ప్రజ్ఞ నాయక్ కోరారు.

## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సం

నాగారం జూన్ 26 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని పసునూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా 27, తేదీన ధ్వజస్తంభానికి ,28 విగ్నేశ్వర పూజ, పుణ్యా వచనం, అభిషేకం, నవగ్రహ మంటపరాధన, శాంతి కళ్యాణ మహోత్సవం , కార్యక్రమాలను కుందుర్తి కృష్ణ ప్రసాద్ గురుకుల్ గారికి కార్యక్రమాలను నిర్వహిస్తామని దేవాలయ కమిటీ తెలిపారు. గ్రామస్తులు ప్రతి ఒక్కరు ఆహ్వానము స్వీకరించి భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయగలరు.

# మత్తు, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోదాడలో ర్యాలీ

**మాదక ద్రవ్యాలతో జీవితాలపహాశనం**
**యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.**
**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**
**ఆర్డీవో సూర్యనారాయణ,**
**డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**






కోదాడ టౌన్ జూన్ 26 ( ప్రజా జ్యోతి): గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రజలందరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆర్డీవో సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డిహా ప్రజా,ప్రతినిధులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి వలన యువత పెడదారి పడుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గంజాయి, డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం కాశీనాథం ఫంక్షన్ హాల్ లో కళాశాల విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా డ్రగ్స్ తీసుకుంటే కలిగే నష్టాలను వీడియోల రూపంలో చూపించారు. డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూహాయువత మత్తులో చిత్తు కావద్దని ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జీవితం అంధకారం అవుతుందని మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకై కళాశాలల్లో,విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ప్రమాణం చేయించారు. మత్తు పదార్థాలు సేవించిన, విక్రయించిన చట్టరీత్యా నేరమని డ్రగ్స్ విక్రయించే వారిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని. ప్రమీల, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,ఎంపీపీ మల్లెల. రాణి, జడ్పిటిసి కృష్ణకుమారి, కోదాడ పట్టణ సిఐ రాము , రూరల్ సీఐ రజిత రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి. సుబ్బారావు, డివిజన్ విద్యాధికారి సలీం షరీఫ్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వేముల. వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, నవీన్, రాంబాబు మల్లేష్,హా మున్సిపల్ కౌన్సిలర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు: సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి జూన్ 26 (ప్రజా జ్యోతి) : యువత గంజాయి, డ్రగ్స వంటి మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ సూచించారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవంను పురస్కరించుకొని నూతనకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించి డ్రగ్స వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...



ఫ్రెండ్స్ ఒత్తిడి వల్ల లేక సరదాగా కోసమో సంతోషంతో అలవాటైన డ్రగ్స చివరకు దుఃఖంతోనే అంతమవుతుందని అన్నారు. అంతేకాకుండా అనేక రకాల మానసిక ఆరోగ్య రుగ్మతలకు డ్రగ్స కారణమవుతాయని తెలిపారు. ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స జోలికి తమ పిల్లలు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు. డ్రగ్స వాడటం లేదా అమ్మడం చట్టప్రకారం నేరమని నార్కోటిక్ డ్రగ్స అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్స యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. పోలీస్ శాఖ తుంగతుర్తి సర్కిల్ పరిధిలో ఉన్నత అధికారుల సూచనలతో డ్రగ్స్, గంజా నివారణ పట్ల యువతకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే డ్రగ్స నిర్మూలన కేవలం పోలీసుల ఒక్కరి బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఒక్కరు డ్రగ్స ను నిర్మూలించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జూకూరి సైదులు, మండల విద్యాధికారి రాములు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం - ఎస్సై శేఖర్




అడవిదేవులపల్లి (మిర్యాలగూడ), జూన్ 26, (ప్రజాజ్యోతి): మాదక ద్రవ్యాల వ్యసనాలకు ఎంతోమంది యువత బానిసలుగామారి వారి జీవితాలతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అడవిదేవులపల్లి ఇంచార్జ్ ఎస్సై శేఖర్ అన్నారు. బుధవారం ప్రపంచ డ్రగ్స నిర్మూలన దినోత్సవం సందర్భంగా అడవిదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి అడవిదేవులపల్లి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు, విద్యార్థులకు డ్రగ్స, గంజాయి తీసుకోవడం వల్ల కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఉదాహరణలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎస్సై శేఖర్ మాట్లాడుతూ సమాజంలో డ్రగ్స మహమ్మారిని తరిమికొట్టి డ్రగ్స రహిత సమాజంగా నిర్మించి భావితరాలను కాపాడుదామని అన్నారు.అలాగే డ్రగ్స ను అరికట్టే బాధ్యత సమాజంలో ఉన్నటువంటి యువత పైన ఆధారపడి ఉంటుందని తెలిపారు. డ్రగ్స నిర్మూలనకు యువత కాకుండా సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్,కానిస్టేబుల్ అంజి,గిరి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలేరులో ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం

ఆలేరు జూన్26(ప్రజాజ్యోతి): ఆలేరు పట్టణమునకు చెందిన ప్రముఖ పాఠశాలకు చెందిన బస్సులు ఫిట్నెస్ లేకుండానే విద్యార్థులను తరలిస్తున్న సంఘటనపై విద్యార్థి సంఘ నాయకులు వెళ్లి పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే మాకు అన్ని అనుమతులు ఉన్నాయని, ఏ అధికారికి చెప్పుకుంటావో చెప్పుకో అని మాట్లాడుతున్నారని సీఆర్పీఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్ అన్నారు. తమ బస్సులకు అన్ని రకాల అనుమతులు వున్నాయని నడిపే స్కూల్ బస్సు ను ఆర్టీఏ అధికారులు ఫిట్ నెస్, ఇతర అనుమతులు లేవనే కారణం తో బస్సును సీజ్ చేశారని, ఫిట్ నెస్ లేని బస్ నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పాఠశాల యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల రక్షణకు విద్యాశాఖ, రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, స్కూల్ లోనే పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలను యాజమాన్యం నిర్ణయించిన ధరలకే తీసుకోవాలని, విద్యను వ్యాపారంగా మారుస్తున్న పాఠశాలల యాజమాన్యలను కఠినంగా శిక్షించాలని,విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి ప్రతి ప్రయివేటు పాఠశాలలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థుల కు 25% సీట్లు కేటాయించి ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు.





## ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**సిఐ కొండ మల్లేపల్లి ధనుంజయ**
**ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**



కొండమల్లేపల్లి, జూన్, 26 ప్రజాజ్యోతి: మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కొండమల్లేపల్లి సిఐ కొండ మల్లేపల్లి ధనుంజయ ,ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి , ఎస్ఐ రామ్మూర్తి సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, కొండ మల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు,కోట్ల జగదీష్, మాడుగుల యాదగిరి, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిజి పిఈ సెట్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సంధ్యని సన్మానించిన ఐవిఎఫ్ రాష్ట్ర,జిల్లా కమిటీ,మాజీ ఎమ్మెల్యే సునీత




సంధ్యని సన్మానిస్తున్న ఐవిఎఫ్ కమిటీ, మాజీ ఎమ్మెల్య సునీత

ఆలేరు, జూన్ 26,(ప్రజాజ్యోతి): ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన చిట్టిమిల్ల సంధ్య ఇటీవలప్రకటించిన టిజీపీఈ సెట్ లో తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించినందుకు గర్విస్తూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ,యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంధ్యకి భవిష్యత్తు లో ఎలాంటి అవసరం ఉన్న ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే గోంగిడి సునీత మహేందర్ రెడ్డి లు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సారాబు సంతోష్ కుమార్,రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి ఆంజనేయస్వామి ,యూత్ అధ్యక్షుడు సముద్రాల సంతోష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్పన, జిల్లా ధార్మిక పరిషత్ చైర్మన్ సారాబ్ లక్ష్మణ్, వాణిజ్య కమిటీ చైర్మన్ కుక్కుటపు చంద్రశేఖర్, జిల్లా పొలిటికల్ చైర్మన్ చందా సాయిబాబా, జిల్లా కమిటీ నాయకులు పొద్దుటూరి రమేష్, కొకల సందీప్ తోట ప్రశాంత్ , బుక్కాల శ్రీనివాస్,సముద్రాల వెంకట్ సముద్రాల వేణు, చొల్లేటి కనకబుషణం, సొల్లేటి నాగయ్య, బెల్దే సంతోష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నెంబర్ ప్లేట్ లేని మూడు ట్రాక్టర్ల సీజ్, కేసు నమోదు



మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని యాద్గారిపల్లిలో బుధవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలలో నెంబర్ ప్లేట్ లేని మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై కే నరేష్ కుమార్ తెలిపారు. అనంతరం యాద్గార్పల్లి, తడక మళ్ళ , తక్కెళ్ళపాడు గ్రామాలలో గ్రామస్తులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా వాహనానికి సంబంధించిన నెంబర్ ప్లేట్, ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని కోరారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# మత్తు మహమ్మారిని తరిమి వేయాలి

**ఎస్సై యాదవేందర్ రెడ్డి**

మోతె జూన్ 26( ప్రజా జ్యోతి ): కోదాడ మోతె గ్రామాల్లో మత్తు కలిగించే గంజాయి డ్రగ్స్ ను తరిమి వేయాలని యస్ ఐ యాద వెందర్ రెడ్డి అన్నారు బుధ వారం మండల కేంద్రం లో జిల్లా లీగల్ సర్వీస్ అధారిటి మరియు హెల్త్ సిబ్బంది ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామలలో ఏ లాంటి అసంఘిక కార్యక్రమాలు జరిగితే సమాజ వ్యవస్థ పూర్తి గా ధ్వంసం అవుతుందని చెప్పారు చిన్న వయస్సు పిల్లలు గంజాయి డ్రగ్స్ పాన్ మసాలా గుట్కా ల బారిన పడకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ వస్తున్న వర్ష కాలం సీజన్ లో సీజనలో వ్యాధులకు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ కమలమ్మ హెల్త్ అసిస్టెంట్ రవి కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంద కిషోర్ ప్యారా లీగల్ వాలంటరీ లు గట్టి గుండ్ల రాము పల్లెల రాము బొడ్డు సాలయ్య పల్లెల లక్ష్మణ్ అంగన్వాడీ టీచర్ డి పద్మ ఆశ కార్యకర్తలు లక్ష్మి ఉపాధ్యాయురాలు లక్ష్మి కామేశ్వరి కవిత ఉషా రాని తదితరులు పాల్గొన్నారు



# డ్రగ్స్ రహిత మిర్యాలగూడ సాధన కోసం సమిష్టిగా కృషి చేద్దాం

**పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలనా దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**తల్లిదండ్రులు,గురువులు యువతను నిరంతరం పర్యవేక్షణ చేయాలి**

మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజాజ్యోతి ) : డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడటం తోపాటు, డ్రగ్స్ రహిత మిర్యాలగూడ కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పిలుపునిచ్చారు. అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలో డిఎస్పి రాజశేఖర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల పై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని సాగర్ రోడ్ లో రాజీవ్ చౌక్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో బి ఎల్ ఆర్ మాట్లాడుతూ మానవ సమాజానికి పెను ప్రమాదం మాదకద్రవ్యాలని అన్నారు. క్షణికమైన ఆనందం కోసం యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారన్నారు. డ్రగ్స్ వలన భవిష్యత్తులో శారీరక మానసిక రుగ్మతలు తలెత్తి జీవితం నాశనం అయిపోతుందని అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కుటుంబాలు కూడా విచ్ఛిన్నమవుతున్నాయని, మాదకద్రవ్యాల మత్తులో యువత పెడదారి పడుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇటీవల మిర్యాలగూడలో మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువైందని ఇది చాలా బాధాకరమని అన్నారు. ఇతర ప్రాంతాల్లో కూడా మిర్యాలగూడ కు చెందిన




యువకులు మదకద్రవ్యాల కేసులో పట్టుబడటం ఆందోళన కలిగిస్తుందన్నారు. డ్రగ్స్ రైతు తెలంగాణ కోసం ఒకవైపు రేవంత్ రెడ్డి సర్కారు ముంబరంగా కృషి చేస్తుందని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా కుటుంబంలో తల్లిదండ్రులతో పాటు, చదువులు నేర్పే గురువులు సైతం వారి ప్రవర్తన పై నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. డీఎస్పీ కే రాజశేఖర్ రాజు మాట్లాడుతూ గంజాయిని అరికట్టడంలో పోలీసులు శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నామని,ఇటీవల గంజాయి విక్రయ దారులను అదుపులోకి తీసుకొని వారి వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కానీ మాదకద్రవ్యాలకు బానిసలు అయిన వారు, ఈ అక్రమ దందాను నిర్వహిస్తున్న కేటు గాళ్ళు రకరకాల ఇతర మత్తు పదార్థాలతో వ్యాపారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గురజాల ప్రాంతం నుండి మత్తును కలిగించే టాబ్లెట్లను భారీ ఎత్తున మిర్యాలగూడకు దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నారని, మరోవైపు గంజాయిని చాక్లెట్ల రూపంలో, లిక్విడ్ రూపంలో మార్చి యువతను డ్రగ్స్ బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. సమాచారం అందగానే ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నామని, ప్రజలు యువకులు విద్యార్థులు మాదకద్రవ్యాల పై ఎలాంటి సమాచారం ఉన్న భాధ్యత గా తమకు అందజేయాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రతినిత్యం ప్రార్థన సమయంలో మాదకద్రవ్యాల వినియోగం, నష్టాలపై విద్యార్థులకు అవగాహన కలిపించాలని కోరారు. ప్రత్యేక పోలీస్ బృందాలు నిరంతరం మాదకద్రవ్యాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాయని అన్నారు. డ్రగ్స్ రైతు మిర్యాలగూడ సాధనలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులు అన్న భీమోజు గాయత్రి, కే నిత్య, శ్లోక, స్వేచ్ఛలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఓ బాలాజీ నాయక్,సిఐలు సుధాకర్, పి. నాగార్జున, వీరబాబు,ఎక్సైజ్ సీఐ మహేశ్వర్ రెడ్డి, ఎస్సైలు శ్రీను నాయక్, రవికుమార్, కృష్ణయ్య, రాంబాబు, కె నరేష్ కుమార్, మోహన్ బాబు,సిబ్బంది, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.







# డ్రగ్స్ రహిత సమాజమే పోలీసుల ధ్యేయం

**సీఐ జనార్ధన్ గౌడ్**

హాలియా,జూన్26(ప్రజా జ్యోతి) : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యమని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ గౌడ్ అన్నారు.బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు యువకులు వివిధ పార్టీల రాజకీయనాయకులతో కలసి హాలియా పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాధకద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ బస్టాండ్ నుంచి ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను సేవించడం వలన జరిగే అనర్థాలు నష్టాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.మాదక ద్రవ్యాలకు బానిస కావడంతో




కుటుంబాలు జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. మాదకద్రవ్యాలకు నేటి యువత దూరంగా ఉండాలని సూచించారు ఒకవేళ వాటికి బానిస అయితే జీవితానికి అర్థమే ఉండదని అన్నారు.ప్రస్తుతం తీరిక లేని జీవితంలో తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎక్కడ తిరుగుతున్నారు అనే విషయాలపై శ్రద్ధ చూపాలని కోరారు.పిల్లలు మత్తుకు బానిస కాకుండా తల్లిదండ్రుల్లో అవగాహన రావాలని పేర్కొన్నారు.డ్రగ్స్ పై పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా,వినియోగ సమాచారం అందినట్లయితే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. హాలియా పట్టణాన్ని డ్రగ్స్ రహిత పట్టణంగా మార్చడానికి ప్రతి ఒక్కరు చేయూత ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో ఎస్సై సతీష్ రెడ్డి, అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,కౌన్సిలర్లు వర్ర వెంకట్ రెడ్డి,నల్లబోతు వెంకటయ్య, దేపావత్ ప్రసాద్ నాయక్,మజహార్ మోహినుద్దీన్, నకిరేకంటి సైదులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడమే లక్ష్యం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



**చిలుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి**

చిలుకూరు జూన్ 26 (ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. బుధవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం నుండి అత్యధికంగా నిధులు తీసుకొని వచ్చి సమగ్ర అభివృద్ధి చేస్తామని అన్నారు. అభివృద్ధిలో మండల స్థాయి అధికారులు భాగస్వాములు కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు తెలియజేయాలని అధికారులుకు సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో భాగంగా మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ప్రతి శాఖను ఎమ్మెల్యే సమగ్రంగా విశ్లేషణ చేశారు ఎమ్మెల్యే అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేకపోవడంతో మండల సమాఖ్య ఏపిఎం దుర్గాప్రసాద్ పై మండిపడ్డారు. ఉపాధి హామీ పథకం నివేదికలో తప్పులు ఉన్నాయని అధికారికంగా ఇచ్చే నివేదికలు తప్పులు ఉంటే ఎలా అని సరైన నివేదికలు ఇవ్వాలని ఏపీఓ నిర్మలకు సూచించారు. గ్రామాల్లో అర్హత కలిగిన పేదలకు ఇల్లు మంజూరు చేయాలని వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు ఎమ్మెల్యేను కోరారు. లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలని అలాగే గ్రామాలకు ఆర్టీసీ బస్సు రావడం లేదని బస్సు వచ్చేలా చూడాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య ఎమ్మెల్యే అని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అర్హత కలిగిన వారికి ఇల్లు మంజూరు చేస్తామని, ఆర్టీసీ బస్సు గ్రామాలకు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, జడ్పీ కోఆప్షన్ సభ్యులు జానిమీయ, ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ ధ్రువ కుమార్, ఎంపీడీవో గిరిబాబు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందచేసిన ప్రతిభ యూత్ సభ్యులు

నాగారం జూన్ 26 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఆదివారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో గ్రామానికి చెందిన యల యాదగిరి కి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది.సుమారు ఆరు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగింది.ఇల్లు దగ్ధం అయ్యి రోడ్డున పడ్డ ఆ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ప్రతిభ యూత్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలిచారు 6000 రూపాయల ఆర్థిక సహాయన్ని బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ సంధర్బంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పేరాల యాదగిరి మరియు సహాయ కార్యదర్శి వంగూరి కుమార్ లు మాట్లాడుతూ ఇరవై ఏళ్ల ప్రతిభ యూత్ ప్రయాణంలో ఇబ్బందుల్లో ఉన్న ఎన్నో కుటుంబాలకి మా యూత్ తరుపున వీలు అయిన మేరకు సహాయ సహకారాలు అందచేస్తున్నమని అందులో భాగంగానే యల యాదగిరి కుటుంబానికి కూడా బుధవారం ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశమని అన్నారు.ఇల్లు దగ్ధం అయ్యి సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో ఇంకెందరో వీలు అయిన మేరకు స్వచ్ఛంధ సంస్థలు వాళ్ళు మరియు మానవతా వాదులు సహకారం అందించాలని. అలాగే ప్రభుత్వం కూడా ప్రమాదం పైన నిపుణులచే విచారణ చేసి ఆ కుటుంబం నష్ట పోయినా ఆస్తి విలువ సుమారు ఆరు లక్షలు ఉన్నందున పూర్తిగా నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మహేష్,సమ్మయ్య.సభ్యులు అవిలమల్లు,అబ్బాస్,రాజు, దర్గస్వామి,మహేష్, సురేష్, దయానంద్,వెంకటేష్ లు మరియు బాధిత కుటుంబ సభ్యులు యాదగిరి,రాజు. గ్రామస్థులు ముత్తయ్య,యాదగిరి,వంగూరి వెంకటయ్య, సాలయ్య,పేరాల వెంకటయ్య, జయమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.





# అక్రిడేషన్ ఉంటేనే ఆఫీసులో అనుమతిస్తామన్న తహశీల్దార్

**జర్నలిస్టులను అనిచివేస్తున్న అధికారులు**
**అధికారిని ప్రశ్నిస్తే విలేకరిని బెదిరింపులు**
**అంతు చిక్కని ఆఫీస్ కార్యం**



మోతె జూన్ 26( ప్రజా జ్యోతి ): ఆక్రిడేషన్ కార్డు ఉంటేనే ఆఫీసు లో కి అనుమతిస్తామని,ప్రశ్నిస్తే విలేకరులని బెదిరింపులు ,అక్రమ కేసులు పెడతామనే తీరును మోతె తహశీల్దార్ వ్యవహరించారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో గతం లో జరిగిన అవినీతి అక్రమాల పై గడిసిన రెండు రోజుల క్రితం టైమ్స్ ఆఫ్ వార్త దిన పత్రిక లో వచ్చిన కథనం పై స్థానిక టైమ్స్ ఆఫ్ వార్త పై విలేకరి తహసీల్దార్ నీ కలసి వివరణ అడగటానికి వెళ్ళగా తహసిల్దార్ లేకపోవడంతో కంప్యూటర్ ఆపరేటర్ ను అడగగా తహసీల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం ఇవ్వడం తో ధరణి లో జరుగుతున్న సమస్యలను వెలికి తీయడానికి ధరణి ఆపరేటర్ ను ఫోటో తీయడం జరిగిందని సిబ్బందిలో ఒకరు తహసీల్దార్ ఫోన్ లో సమాచారం ఇవ్వగా తహసీల్దార్ ఎస్సైకి పిర్యాదు చేసి హుట హుటినా కార్యాలయలనికి చేరుకున్నారు. మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులైన విలేకరి లక్ష్మణ్ ను సుమారు ఒక గంట ముప్పై నిమిషాల పాటు ప్రశ్నించి ,అవమాన కరంగా మాట్లాడి,మీకు సమాధానం చెప్పడానికి నాకు సమయం లేదని, దాబాయిస్తూ,అక్రిడేషన్ కార్డులు ఉన్న విలేకరులు మాత్రమే తహసీల్దార్ కార్యాలయం లోకి రావాలని హుకుం జ్యారి చేశారని లక్ష్మణ్ కు జరిగిన అవమానం తో పలువురు విలేకరులు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది. తహసీల్దార్ ఛాంబర్ లో ఇద్దరు అర్ఐ లు,సినియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్ లు,రికార్డు అసిస్టంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు, విలేకరి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ అవమాన కారంగా మాట్లాడుతూ మానో భావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించి తిరిగి విలేకరి పైన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఎస్సైకి ఫిర్యాదు చేయడం. జరిగిందని దీనిని ఖండిస్తూ మండల మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల కమిటీ ప్రజా గొంతుకగా పనిచేసే విలేకరులను అణిచివేయాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏర్పుల సాయి కృష్ణ, గురిజాల వెంకన్న, గట్టిగుండ్ల రాము, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్ కొండ ఉదయ్,దారమల్ల ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలి

**పోచంపల్లిలో అదనపు గదుల ప్రారంభోత్సవము**
**జూలూరులో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన**
**జడ్పీ చైర్మన్ ఏలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భూదాన్ పోచంపల్లి, జూన్ 26 (ప్రజాజ్యోతి): పేద ప్రజలు తమ అనారోగ్య సమస్యలతో బాధపడే రోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ ఏలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10.50 లక్షల జడ్పీ 15వ ఆర్థిక సంఘం నిధులతో అదనపు గదుల ప్రారంభోత్సవం చేశారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జూలూర్ గ్రామములో ఆయుష్మాన్ ఆరోణ్యమందిరం (ఉప కేంద్రం) నూతన భవన నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల అనారోగ్య సమస్యల పరిష్కారానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలు దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్.పాపారావు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. యశోద మండల వైద్యాధికారి డాక్టర్. శ్రీవాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి ఎంపీడీఓ భాస్కర్ తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ కౌన్సిలర్లు కాంగ్రెస్ బిఆరెస్ నాయకులు ఆరోగ్య కేంద్రంల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సూర్యాపేట జిల్లా ఖజానాధికారిగా ఎస్.రవికుమార్

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 26 (ప్రజాజ్యోతి): నూతనంగా సూర్యాపేట జిల్లా ఖజానాధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీ ఎస్ రవికుమార్ ని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం సూర్యాపేట జిల్లా వారు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి వారికి స్వాగతం తెలియజేసినారు.ఈ సందర్భంగా డి.టి.ఓ- ఎస్.రవి కుమార్ మాట్లాడుతూ మరల ఈ జిల్లాకు డిటివోగా రావడం చాలా ఆనందంగా ఉందని అందరి ఉద్యోగుల సమస్యల పట్ల సావధానంగా ఉంటానని జిల్లా కలెక్టర్ సహకారంతో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎస్ కే.జానీ మియా, దున్న శ్యామ్,డి.బాలు, ఏటీవోలు-డి.శ్రీనివాస రావు,ఎం. అనిల్ కుమార్,ఎస్టివోలు-నరసింహ, ముక్తదీర్,రమేష్,శ్రీనివాసరావు, బాలాజీ నాయక్, నరహరి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**

నల్లగొండ జూన్ 26(ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర జిల్లా ప్రధాన ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అలాగే వైద్యులు, సిబ్బంది పనితీరు మెరుగుపరిచే విషయంలో పారదర్శకతకు ఆయా వార్డులు, హెచ్ ఓ డి ల విభాగాలలో సీసీ కెమెరాలు, ఆపరేషన్ థియేటర్ ల లో ఏసీలు, ఇతర అవసరమైన ల్యాబ్ ఈక్విప్మెంట్స్ ఏర్పాటు చేస్తామని జిల్లా కేంద్ర ఆసుపత్రిలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ హామీ మేరకు ఆయా మిషనరీని ఏర్పాటు చేసేందుకు ఆయన జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు, అలాగే డి సి హెచ్ ఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా వార్డులలో సిసి కెమెరాలు ఏర్పాటు అవసరమైన ల్యాబ్ ఎక్విప్మెంట్స్ అన్నిటికి సంబంధించిన తుది ప్రతిపాదనలను తక్షణమే సమర్పించాలని. అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో వెంటనే వాటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలో డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పనితీరు, పారిశుధ్యం,



ఔట్ పేషెంట్లు, ఇతర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ నిత్యానంద్, డిసిహెచ్ఎస్ మాతృనాయక్, టి ఎస్ ఎం ఐ డి సి ఇంజనీర్ తదితరులు ఉన్నారు.

## పుల్లూరు కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు

మునగాల జూన్ 26 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ప్రముఖ కంటి వైద్యశాల పుల్లూరు కంటు వైద్యశాల కోదాడ వారి ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్స జరిపి కంటి అద్దాలు ఇస్తామని ఒక ప్రకటనలో వారు తెలిపారు. గ్రామంలోని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం 8 గంటల నుండి ఈ శిబిరంలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

**సాయిరాం రూఫింగ్ ఇండస్ట్రీ ప్రారంభించిన కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి**





కొండమల్లేపల్లి, జూన్ 26 ,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నల్గొండ రోడ్ లో సాయిరాం రూఫింగ్ ఇండస్ట్రీని బుధవారం కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి నూతన ప్రారంభోత్సవం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలనీ నలుగురికి ఉపాధి అవకాశాలు ఇచ్చే స్థాయిలో వుండాలని పిలుపు నిచ్చారు.కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కొత్త కొత్త వ్యాపారాలు అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమన్నారు సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న నిర్మాణ పరిశ్రమ అనేక ప్రాంతాలలో ఇప్పటికే ఉన్న నూతన భవనాల పునరుద్ధరణ కారణంగా రూఫింగ్ ఇండస్ట్రీ మార్కెట్ బలమైన వృద్ధిని సాధించిందని జనాభా మరియు అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రంగం యొక్క డిమాండ్లను తీర్చడానికి తాజాగా వ్యాపారస్తులు, ప్రజలు రూఫింగ్ కలర్ రేకులను ఇష్టపడుతున్నారన్నారు. వ్యాపారస్తులకు సరళమైన ధరలకు ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రముఖులను సాయిరాం రూఫింగ్ ఇండస్ట్రీ ప్రొప్రైటర్ ముత్తోజు రవి శాలువాలతో ఘనంగా సన్మానించారు వారితోపాటు ఈ కార్యక్రమంలో సిఐ ధనుంజయ ,ఎస్ఐ రాముర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, ముత్తోజు జయశంకర్, బండారు శ్రీకాంత్, సురేందర్, మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, నీలం శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి శంకర్, పర్వత్ రెడ్డి, పాశం వర్ధా రెడ్డి, పాశం వేణుగోపాల్ రెడ్డి,కోమండ్ల సత్తయ్య, మాజీ ప్రిన్సిపాల్ ముత్తయ్య, పసునూరి బుచ్చా చారి, పసునూరి చెన్నయ్య చారి, గట్టుపల్లి శేఖర్ రెడ్డి, పిల్లి సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

**-నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు**
**-యువత యాంటీ డ్రగ్స్ వారియర్ గా నిలవాలి**
**-భవిష్యత్ నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి**

నిడమనూరు, జూన్ 26(ప్రజాజ్యోతి):యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు అన్నారు.బుధవారం నిడమనూరు పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కారించుకొని నిడమనూరు బస్టాండ్ నుంచి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధిని అది చాప కింద నీరులా వ్యాప్తి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైందన్నారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్నారు.మత్తు పదార్థాల రవాణా,సరఫరా వినియోగాన్ని నిర్మూలించి తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేస్తుందని, రాష్ట్ర యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గంజాయి వినియోగంతో జరిగే అనర్థాలపై వివిధ శాఖల సమన్వయంతో పోలీసుశాఖ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని తెలిపారు. గంజాయి విక్రయాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నంబర్ 8712671111 ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకుండా మానవాళిని రక్షించేందుకు, మాదక ద్రవ్యాల వాడకం లేని సమాజాన్ని సృష్టించేందుకు తమవంతు సహ కారం అందించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యువకులు వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ మోడల్ స్కూల్, హైస్కూల్ టీచర్స్ ,విద్యార్థులు అడ్వకేట్ వీరయ్య , పోలీస్ సిబ్బంది, తదితరులు ,పాల్గొన్నారు.






## మెగా డీఎస్సీ వేసి, గ్రూప్ 2,గ్రూప్ 3 పోస్టులు పెంచాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్**

మునగాల జూన్ 26 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ ప్రభుత్వా డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక మండల కేంద్రం తో, పాటు నేల మర్రి గ్రామాల్లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సమస్యల పై సర్వే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ నియామాకాల పై జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న రెండు లక్షల ఉద్యోగాలకు సంబంధించిన విధివిధానాలు ప్రకటించాలని కోరారు. మెగా డీఎస్సీ ప్రకటించడంతోపాటు 25 వేల డిఎస్సి పోస్టులు పెంచాలని అన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ కనుగుణంగా గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని డిమాండ్ చేశారు గ్రూప్ 1లో 1:100 పోస్టులు పెంచి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు.ప్రభుత్వం చెల్లిస్తానన్న నాలుగు వేల రూపాయల నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలని కోరారు. ఉద్యోగ నియామాకుల విషయంలో గత ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోయిన నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని చూపెట్టాలని కోరారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల ఉద్యోగ నియామకాల వాగ్దానాల అమలు కోసం చొరవ చూపాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది యువతీ యువకులు ఉన్నత విద్యా వంతులు సరైన విద్యా ఉపాధి అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారందరికీ ఉపాధి అవకాశాలు చూపెట్టాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్ బోయిళ్ల నవీన్ నాయకులు వినోద్,సతీష్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కలిసికట్టుగా కదలి రావాలి

**మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుంది**

**ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం ర్యాలీలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**



నల్లగొండ జూన్ 26(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లాను మాదకద్ర వ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. ప్రపంచ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు, లైన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్, డాక్టర్స్ అసోసియేషన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 12 బెటాలియన్ పోలీసులు, పి ఈ టి అసోసియేషన్ సభ్యులతోపాటు, నల్గొండ పట్టణ పుర ప్రముఖులు, జిల్లా పరిషత్, ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ, గిరిజన అభివృద్ధి శాఖ లకు చెందిన అధికారులు, సిబ్బందితో నిర్వహించిన ఈ ర్యాలీ "డ్రగ్స్ ను నిర్మూలిద్దాం యువతను కాపాడుదాం "... "డ్రగ్స్ వద్దు జీవితం వద్దు ".... "డ్రగ్స్ ను పక్కన పెట్టు జీవితాన్ని గాడిలో పెట్టు"... అని నినాదాలతో సాగింది. క్లాక్ టవర్ వఫండ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, మనిషి జీవితంలో 15 నుండి 35 సంవత్సరాల లోపు వయసు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందని అన్నారు. ఆలోచన మందగించే ఏదైనా విషంతో సమానమని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో యువత మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని, ఒకవేళ వాటికి బానిస అవుతే జీవితానికి అర్థమే ఉండదని అన్నారు. యువత కుటుంబానికి అండగా నిలబడాలని కోరారు. జిల్లాలో మత్తుమందులు అన్నవి కనపడకూడదని చెప్పారు. ఇందుకుగానుఅన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నల్గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత తీరికలేని జీవితంలో తమ పిల్లలు ఏం చేస్తున్నారు ?ఎక్కడ తిరుగుతున్నారనే విషయాలపై తల్లిదండ్రులు శుద్ధ చూపడం లేదని, దీంతో కొన్ని మాధ్యమాల ద్వారా పిల్లలు చెడు వైపుకు వెళ్తూ మత్తుకు బానిస అవుతున్నారని, పిల్లలు ఏం చేస్తున్నారో రోజువారి పరిశీలన చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని గుర్తు చేశారు. పిల్లలు మత్తుకు బానిస కాకుండా మొదట తల్లిదండ్రుల్లో అవగాహనరావాలని అన్నారు. పర్యవేక్షణచేయకపోవడం వల్లే పిల్లలు చెడు వైపు చూస్తున్నారని, అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మదకద్రవ్యాల అమ్మకం, రవాణా, వాటి మూలాలు ఎక్కడున్నాయనే వాటి పైన ఉక్కు పాదం మోపుతామన్నారు. మాదకద్రవ్యాలు అనేవి పెద్ద ట్రాప్ అని, వాటికోసం యువత ప్రయత్నించకూడదని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసిన వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని, మాదకద్రవ్యాలు అమ్మిన, సప్లై చేసిన ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి, విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి, నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అమరెందర్ రెడ్డి,లయన్స్ క్లబ్ చైర్మన్ కె.వి. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

**నేటి యువతపై మాదకద్రవ్యాల పంజా.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు వాటిని అరికట్టడం పై అవగాహన సదస్సు.**

**మాదకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువత జీవితాలు..**

**మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, తాసిల్దార్ వి. ఆంజనేయులు.**



మునగాల జూన్ 26 (ప్రజా జ్యోతి): యువత మాదగద్రవ్యాలకు అలవాటు పడితే వారి బంగారు భవిష్యత్తుతో పాటు దేశ భవిష్యత్తు నాశనమవుతుందని మునగాల ఎంపీడీవో రమేష్ దీని దయాల్ అన్నారు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసంగిస్తూ సరదా కోసం మాదగద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని ఇలాంటి సరదాలు వద్దని సూచించారు విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో విద్య నభ్యసించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవితకాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతున్నారని అన్నారు చెడు వ్యసనాలకు బానిసలై చదవకుండా సంతోషంగా ఉన్నామని ఊహించుకుంటే జీవితమంతా కష్టాలు శ్రమతో గడపాల్సి ఉంటుందన్నారు మునగాల ఏఎస్ఐటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించిన కలిగి ఉన్న చట్టప్రకారం కోర్టు శిక్ష విధిస్తుందని వివరంగా తెలిపారు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను మాదకద్రవ్యాలు మానసికస్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది అని వాటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోవద్దని ప్రాణాలు కోల్పోయిన వారిలో 25 ఏళ్ల వయసులో వ్యసనాలకు లోనైనా వారు ఇప్పుడు 16 ఏళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయని ఆయన అన్నారు. ఇష్టమైన పనులు చేసినప్పుడు గాని ఇష్టమైన సంగీతం విన్నప్పుడు గానీ మనలో ఉత్సాహం కలిగి ఆ సమయంలో మెదడులో కొన్ని రసాయనాలు విడుదలై తాయని వాటిని అంటారని మాదగద్రవ్యాలను వాడేవారు సాధారణ స్థితిని కోల్పోవడంతో ఈ ఎండాల్ఫిన్ విడుదల భిన్నంగా ఉంటుంది అని మత్తు ఉంటేనే ఎండార్ఫిన్ విడుదలవుతాయని దీనివల్ల అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు అని వాటిని (డ్రగ్స్) ఎక్కువగా తీసుకోవడం వలన మెదడు ఐజాక్ కావడంతో పాటు పనితీరు మొత్తం మారిపోతుందని వీటికి అలవాటు పడిన వారు ఏడాదిపాటు క్రమం తప్పకుండా చికిత్స పొందుతూనే ఉంటారని మునగాల ప్రాథమిక వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మరియు డాక్టర్ పూజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ వి ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మెడికల్ ఆఫీసర్స్ రవీందర్, పూజ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మునగాల మండల పిఆర్టియు అధ్యక్షులు కాసాని నాగేశ్వరరావు అంబేద్కర్ ప్రసన్నకుమారి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి వరం

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**పోచంపల్లిలో 26 కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ**



భూదాన్ పోచంపల్లి, జూన్26 (ప్రజాజ్యోతి): పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి వరం అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీద 26 కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆడపడుచుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపడుచుల తల్లిదండ్రులు కళ్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ బత్క లింగస్వామి, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఎంపీడీఓ భాస్కర్ సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, పాక మల్లేష్ యాదవ్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ సామ మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, సింగిల్ విండో వైస్ సామ మోహన్ రెడ్డి, రాజీవ్ గాంధీ సంఘటన జిల్లా అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సుర్వి యాదయ్య గౌడ్ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలి

**కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్**



సంస్థాన్ నారాయణపురం, జూన్ 26, (ప్రజాజ్యోతి) : మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బిఆర్ఎస్ నేత సు సుర్వి యాదయ్య గౌడ్ ప్రజలకు మరింత సేవ చేయాలని కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. సుర్వి యాదయ్య గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా సుర్వి యాదయ్య గౌడ్ ఇసుక లారీ యజమానుల సంఘాన్ని స్థాపించి వారి సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేశాడన్నారు. సర్పంచ్ గా ఎన్నికై సర్పంచుల సంఘాన్ని స్థాపించి ప్రభుత్వం నుంచి గ్రామాలకు రావలసిన అభివృద్ధి పనుల నిధులు, విధులు, సర్పంచ్ల హక్కుల కోసం పనిచేశాడని కొనియాడారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ప్రజల కోసం మరిన్ని పదవులను అలంకరించి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ళ వేములయ్య గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శివరాత్రి విద్యాసాగర్, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బిసి జాగృతి ఉపాధ్యక్షుడు పల్లపు సురేష్ బాబు, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, లింగస్వామి, లింగన్న, పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అందించే గుణాత్మక విద్యయే ప్రభుత్వ టీచర్ల పనితీరుకు కొలమానం

**ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను మంచి స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలి**

**పాఠశాల ద్వారా క్రమశిక్షణను అలవాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



నల్లగొండ జూన్ 26(ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను జూలై 1 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి విద్యాశాఖ కార్యక్రమాలపై విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను అప్పజెప్పడం జరిగిందని రెండవ జత నాణ్యతతో ఒక పద్ధతి ప్రకారం స్వయం సహాయక సంఘాలు అప్పగించాలని అన్నారు. హెడ్మాస్టర్లు గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ బృందంతో కలిసి పని చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు విద్యశాఖ సమీక్షలో మొదటి అంశంగా తీసుకోవడం జరుగుతుందని, అందువల్ల ఉపాధ్యాయులు పాఠశాలలకు నిర్దేశించిన సమయం ప్రకారం హాజరుకావాలని, ముందస్తు సెలవు లేకుండా ఎట్టి పరిస్థితులలో విధులకు గైర్హాజరు కావద్దని ఒకవేళ గైర్హాజరైతే సస్పెండ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన, లేదా పాఠశాల సమయానికంటే ముందే వెళ్లిపోయినా సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులదే బాధ్యతని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో భాగంగా పనుల కోసం అడ్వాన్సులు సైతం ఇవ్వడం జరిగిందని, ఈ విషయంపై అందరూ హెడ్మాస్టర్లు, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు ,అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీలు దృష్టి సారించి జూలై 1 నాటికి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో క్రమశిక్షణ పెంపొందించేలా విద్యార్థులను తయారు చేయాలని, భవిష్యత్తులో పిల్లలు మంచి స్థానంలో ఉండేలా టీచర్లు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ఫలితాలే ఉపాధ్యాయుల పనితీరుకు గీటురాయి అని,ప్రత్యేకించి జిల్లాలో పదవ తరగతిలో మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పరీక్షల సందర్భంగా తప్పులు జరగకుండా చూసుకోవాలని హెడ్ మాస్టర్లు వారి పరిధిలో కాంప్లెక్స్ మీటింగ్ లు ఏర్పాటుచేసి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. పాఠశాల యూనిఫాంలలో భాగంగా రెండవ విడత ఇచ్చే యూనిఫామ్ సైతం పిల్లలకు ఉపయోగపడే విధంగా ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత ఉండేలా చూడాలని తెలిపారు. అన్ని పాఠశాలల్లో పరిశుభ్రతతో పాటు, పాఠశాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ అన్ని పరిశీలించి ఏవైనా చిన్న చిన్న లోపాలున్నట్లయితే సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర మాట్లాడుతూ జూలై 1 నాటికి అమ్మ ఆదర్శపాఠశాల పనులన్నిటిని పూర్తిచేయాలని, పాఠశాలలకు సంబంధించిన ఆస్తులను సంరక్షింక్షే బాధ్యత హెడ్మాస్టర్ లపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిపి ఓ మురళి, మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, టీఎస్ ఎం ఐ డి సి ఇంజనీర్లు, జిల్లా కేంద్రంలో హాజరుకాగా, అన్ని మండలాల నుండి ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



# అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా ముఠా అరెస్ట్

**ఏడుగురు నిందితుల అరెస్ట్, 2.750కేజీల గంజాయి, 3వేల నగదు స్వాదీనం**

మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజా జ్యోతి ) : అక్రమ గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద 2.750 కేజీల ఎండు గంజాయి,3000వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లుమిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు తెలిపారు.బుధవారం సబ్ డివిజన్ కార్యాలయం లో నిందితుల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన బత్తుల వెంకటేష్, మిర్యాలగూడ పట్టణంలోని వినోబా నగర్ కు చెందిన గుంజ శ్రీకాంత్, గాంధీనగర్ కు చెందిన ఎడవల్లి గని,సుందర్ నగర్ కు చెందిన జాదవ్ మహేష్,ముత్తిరెడ్డి కుంటకు చెందిన పురం సందీప్, రమావత్ సునీల్, గాంధీనగర్ కు చెందిన వేముల సాయిబాబా లు ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు తెలిపారు. మాచర్ల కు చెందిన ప్రధాన నిందితుడు బత్తుల వెంకటేష్ వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి మిర్యాలగూడ ప్రాంతంలో ఎక్కువ రేటుకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారని తెలిపారు. బుధవారం పట్టణంలోని అగ్రిగోల్డ్ వెంచర్ లో కొంతమంది వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నట్లు బ్లూ కోల్డ్,100 కాల్ సిబ్బంది వన్ టౌన్ సిఐ సుధాకర్ కు సమాచారం అందించడంతో సిబ్బందితో



అక్కడికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకొని వారివద్ద గంజాయి, నగదు,4మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని,విచారణ చేపట్టడంతో ముఠా గుట్టురట్టు అయిందని తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన వన్ టౌన్ సిఐ సుధాకర్, టూ టౌన్, రూరల్ సిఐలు పి. నాగార్జున, వీరబాబు,ఎస్సై మామిడి రవికుమార్, కానిస్టేబుల్ ఎన్ శ్రీను, పి నాగరాజు, ఏం. సైదులు, ఎస్కే తమీజుద్దీన్, బి. వీరబాబు, హోంగార్డు వెంకటేశ్వర్లు, సీతారాములు లను జిల్లా ఎస్పీ పి. శరత్ చంద్ర పవార్, డీఎస్పీ రాజశేఖర్ రాజులు అభినందించారు. మిర్యాలగూడలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని డిఎస్పి హెచ్చరించారు.

# మత్తుకు బానిస కావొద్దు

**ఎంపీడీవో వెంకటేశ్వరరావు**

పెన్ పహాడ్ మండలం జూన్ 26 ( ప్రజా జ్యోతి): మాదకద్రవ్యాల వినియోగానికి బానిసైతే ఆ వ్యక్తి బ్రతుకు చిత్తవుతుందని ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, ఎంఈఓ రవి ఎస్సై రవీందర్, అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులచే అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మండల పారా లీగల్ వాలంటర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారుఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా గంజాయి రవాణా ఎక్కువైనట్లుగా మీడియా ద్వారా తెలుస్తుందని తెలిపారు. ఇది దేశ ప్రజల భవిష్యత్తుకు అత్యంత ప్రమాద సూచిక అన్నారు. మాదక ద్రవ్యాల రవాణాను, అమ్మక కొనుగోళ్ళ ను భావి భారత పౌరులుగా విద్యార్థినీ, విద్యార్థులు అడ్డుకొని వారిని చట్టానికి పట్టించాలన్నారు.అలాగే విద్యార్థినీ, విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని కోరారు. తద్వారా మీ బంగారు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల కేసులలో ముద్దాయిగా ఉంటే అతను జైలు నుండి బయటకు రావడం కష్ట సాధ్యమని అన్నారు. అలాగే కేసు విచారణలో అతనిపై నేరం నిరూపణ అయితే కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. తనను తన సోదరుడిని తమ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే చేర్పించారని తాము శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డామన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదవటం చిన్నతనంగా భావించవద్దని సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న వారందరూ ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో చదివి ప్రయోజకులయ్యారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, ఏపిఎం అజయ్ నాయక్, మండల పారా లీగల్ వాలంటీర్లు ఒగ్గు సోమన్న, గజ్జల ధర్మారెడ్డి, వరకాల అంజయ్య, ఒగ్గు ప్రవీణ్, మీసాల నాగయ్య, సిఆర్పిఎఫ్ మండల కమిటీ సభ్యులు దాసరి మట్టయ్య, కందిమల్ల మధుసూదన్ రెడ్డి, పోలీస్, ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# చెరువు మట్టి అక్రమంగా తరలిస్తున్న 2 డోజర్ ట్రాక్టర్లు, 3 టిప్పర్లు స్వాధీనం

మిర్యాలగూడ, జూన్ 26,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ శివారులో గల నల్లచెరువులో నుండి అనుమతులు లేకుండా మట్టి ని తరలిస్తున్న మూడు టిప్పర్లు, 2 రెండు డోజర్ ట్రాక్టర్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు తహశీల్దార్ ఎన్.హరిబాబు,ఇరిగేషన్ డిఇఇ వెంకటరమణ, రూరల్ ఎస్ఐ నరేష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎల్.వీరాస్వామి లు తెలిపారు. సదరు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నల్ల చెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్లతో మట్టిని తరలిస్తూ చెరువు దగ్గరలోనే గల గుడిపాటి శ్రీనివాస్ సర్వే నెంబరు.19లోని భూమిలో ఏర్పాటు చేస్తున్న వెంచర్ కి తరలిస్తుండటంతో సమాచారం అందుకున్న అధికారులు అక్కడికి చేరుకొని వాహనాలను స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులకు అప్పగించడంతో ఇరిగేషన్ శాఖ డీఈ వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలి

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.**
**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.**




సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 26 (ప్రజాజ్యోతి): అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాలు అక్రమ రవాణా,వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహిళ శిశు సంక్షేమ, వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద నుండి సద్దల చెరువు ట్యాంక్ బ్యాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కొత్త బస్టాండ్ నుంచి గాంధీ బొమ్మ,ఎంజీ రోడ్డు,సద్దలచెరువు వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం – 2024 సందర్భంగా జిల్లాలో మహిళ,శిశు ,వికలాంగులు,వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ అలాగే జిల్లా పోలీస్ శాఖ,జిల్లా ఎక్సైజ్ శాఖల యాంటి నార్కోటిక్స్ బ్యూరో,వారి ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. ర్యాలీలో భాగంగా విద్యార్థులకు,యువతకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం అలాగే అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు.మినీ ట్యాంక్ బండ్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యార్థుల తో కార్యక్రమం లో పాల్గొన అందరితో డ్రగ్స్ రహిత సమాజం లో వారు భాగం అయేలా వారితో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన కల్పించారు డ్రగ్స్ అక్రమ రవాణా చేసేవారు,వాటిని ఉపయోగించే వారి వివరాలు పోలీస్ శాఖ కి తెలపాలని అన్నారు.కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ డ్రగ్స్ ప్రోగ్రాం మిషన్ పరివర్తన పోస్టర్స్ ను అవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఎస్పీ యం.నాగేశ్వరావు, డి.ఎస్.పి రవి కుమార్,డి.యం హెచ్ ఓ కోట చలం,జిల్లా సంక్షేమ అదికారి జ్యోతి పద్మ, డిఐఈవో కృష్ణయ్య,డ్రగ్ ఇన్స్పెక్టర్,ఎక్సైజ్ జిల్లా ఆఫీసర్ లక్ష్మ నాయక్,డి.పి.ఆర్.వో రమేష్ కుమార్,జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్,కళాశాల విద్యార్థులు,జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది,కళాశాల ప్రొఫెసర్లు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# జైళ్ల శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట లోని ఇమాంపేట వద్ద పెట్రోల్ బంక్ ప్రారంభం

**జిల్లా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సమయామిశ్రా.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 26(ప్రజాజ్యోతి):సూర్యాపేట రూరల్ మండలంలోని ఇమాంపేట వద్ద జైలు శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పెట్రోల్ బంకును జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్ర,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో కలిసి సౌమ్య మిశ్రా బంకు ప్రారంభించారు.ఈ సందర్భంగా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్ళ శాఖ ద్వారా పెట్రోల్ బంకులు మొదటగా ఉమ్మడి రాష్ట్రంలో కడప జిల్లాలో మొదటి బంకు ప్రారంభమై ఇప్పటికీ 30 పెట్రోల్ బంకులను ప్రారంభించి నడుపుతున్నట్లు మిశ్ర పేర్కొన్నారు.సూర్యాపేట రూరల్ మండలంలోని ఇమాంపేటలో ప్రారంభించిన బంకు జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో ఖైదీల ద్వారా ఈ బంకులను నిర్వహిస్తూ,ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ,ఖైదీలలో పరివర్తన తీసుకువస్తూ,వారి కి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆసరాగా నిలుస్తున్నామని మిశ్రా తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ ప్రజలకు పెట్రోల్ బంకు ద్వారా నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించాలని ప్రభుత్వం జైళ్ళ శాఖ ద్వారా బంకులు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఖైదీలకు సత్ప్రవర్తన ముఖ్యమని,జైలు శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులు ఈ ప్రాంత వారికి ఇతర ప్రాంతాల వారికి కూడా నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించి మెరుగైన సేవలు అందించాలని,మంచి పేరు తేవాలని కలెక్టర్ పేర్కొన్నారు.తప్పు చేసిన వారిని మంచి మార్గంలో నడపాలి అన్నది ప్రభుత్వ లక్ష్యం అని సమాజం తీరుపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు.జైల శాఖ ద్వారా పెట్టిన ఈ పెట్రోల్ బంకును ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జైళ్ళ శాఖ ద్వారా నిర్మించిన ఈ పెట్రోల్ బంకులు ప్రజలు సపోర్ట్ చేయాలని బయట పెట్రోల్ బంకులలో జరుగుతున్న మోసాలపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని కావున నాణ్యమైన కల్తీ లేని పెట్రోల్ డీజిల్ అందిస్తున్న జైళ్ళ శాఖ పెట్రోల్ బంకును ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు.అనంతరం జైల్లో ఖైదీలు తయారుచేసిన వివిధ వస్తువులను జైల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా జిల్లా కలెక్టర్ ఎస్పీలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జైలు శాఖ ఐజి ఎన్ మురళి బాబు,ఎడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,డిఎస్పి రాములు,ఇంజన్ ఆయిల్ డివిజిల్ రిటైల్ సేల్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ యస్ శ్రీకాంత్,జిల్లా సబ్ జైలు అధికారి ఆర్ శోభన్ బాబు,సూర్యాపేట సబ్ జైల్ సూపర్నెంట్ బి సుధాకర్ రెడ్డి ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## ధరణి దరఖాస్తుల పరిష్కారంలో తప్పులు చేయకుండా జాగ్రత్తగా చేయాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్లగొండ జూన్ 26(ప్రజాజ్యోతి): ధరణి దరఖాస్తుల పరిష్కారంలో తప్పులు చేయకుండా జాగ్రత్తగా చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తహసిల్దారులను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారం పై బుధవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి దరఖాస్తుకు ఆర్ ఎస్ ఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడైనా కుటుంబ తగాదాలకు సంబంధించి సమస్య వచ్చినట్లయితే తప్పనిసరిగా ఆధారాలతో సహా నమోదు చేయాలని చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు వచ్చే శనివారం నాటికి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. సర్వే కి సంబంధించి ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా వేరు చేసి సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ తో రెవెన్యూ అసనపు కలెక్టర్ ద్వారా 15 రోజుల్లో వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ధరణి దరఖాస్తులకు సంబంధించి ప్రతిరోజు కొన్ని మండలాల వారిగా ఫైళ్లను తనిఖీ జరుగుతున్నదని, ఇప్పటివరకు 2 డివిషన్ల లోని ఆయా మండలాల వారిగా ఫైళ్ళు తనిఖీ చేయడం పూర్తయిందని, తక్కిన డివిజన్లలో సైతం అదే విధంగా పరిశీలించడం జరుగుతుందని, ఆ విధంగా తహసిల్దారులు సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. కాగా ధరణి దరఖాస్తుల పరిష్కారంపై మండలాల వారిగా తీసుకుంటున్న చర్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఆర్డీవోలు, తహసిల్దార్లు తదితరులు హాజరయ్యారు.

## చిలుకూరులో గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం

చిలుకూరు జూన్ 26 (ప్రజా జ్యోతి):సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం చిలుకూరు గ్రామంలో బాపూజీ గ్రంథాలయం నూతనంగా నిర్మించబడింది. 42 లక్షల తో వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పురాతన భవనం తీసివేసి ప్రజలందరి సహకారంతో నూతన భవనం నిర్మించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది విద్యార్థులు గ్రంథాలయంలో దొరికే పుస్తకాల ద్వారా గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించారన్నారు. రామాపురం క్రాస్ రోడ్ లో ఉన్న పోరస్ కంపెనీ యాజమాన్యం అనిల్ బాబు, ప్రసాద్ రెడ్డి వారు 25 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చి వారి యొక్క సేవ దృక్పథాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

